...త కొత్తపల్లె వెంకట[illegible]
పత్రికాధిపురాలు.

Reg. No. M. 1567

# ఆంధ్రలక్ష్మి.

సంపుటము [illegible] మాసం [illegible] సంచిక [illegible]



# రాజపోషకులు.

శ్రీ జనార్ధనసాధి దివాన్ బక్షీ మహాపాత్రులుంగారు, పర్లాకిమిడి సంస్థానం

శ్రీ వరదా వేంకటేశ్వరరావు నాయుడుగారు

శ్రీ శ్రీ శ్రీ మహారాణీ సాహెబా వారు, తునిసంస్థానము

శ్రీ శ్రీ శ్రీ రాణీ కాకర్లపూడి అప్పలనరసాయమ్మ అమ్మగారు

రామచంద్రపురం

శ్రీమతి వాడ్రేవు పద్మనాభమ్మగారు, పిఠాపురం

# పోషకులు.

శ్రీమతి గాడె మాడిపడుతమ్మగారు

" గజవిల్లి సుభద్రమ్మగారు

" దిగుమర్తి రాజ్యలక్ష్మమ్మగారు

" ఉన్నవ మహాలక్ష్మమ్మగారు

" పేర్ల అన్నపూర్ణమ్మగారు

" దుగ్గిరాల రమణమ్మగారు

" కోమర్రాజు లక్ష్మీనరసమ్మగారు

" వేముల చంద్రమతమ్మగారు

" చతుర్వేదుల సుబ్బమాంబగారు

మ॥రా॥రా॥ రావుబహద్దూరు సత్యవాడ సూర్యనారాయణ ప్రసాదరావు (గారు

" వైశ్యరాజు సూరయ్యరాజుగారు

" అన్నమూరి బుచ్చయ్య శ్రేష్ఠిగారు

" యజుర్వేద వి. శ్యామసుందరరావు బ్రదర్సు

" వెంద్రాం మృత్యుంజయ నాయుడుగారు

మ॥రా॥రా॥ బృడి నారాయణ నాయుడుగారు

" కలపల కామోజి నాయుడుగారు

" అప్పికట తుంబసాధం పంతులుగారు

" నల్ల శివ్వయ్యగారు

# సహాయులు.

శ్రీమతి వరవాశిగిరి వెంకటసుబ్బమ్మగారు

" మాకెల్ల సుబ్బలక్ష్మమ్మగారు

" సాళం రామలింగయ్యగారు

" తాడిమేటి శేషగిరమ్మగారు

" కంభాన శీతాయమ్మగారు

" ఊన్నవ వెంకట సత్యనారాయణమ్మగారు

" కొల్లూరు సోదెమ్మగారు

" పులిపాకం వెంకటరమణమ్మగారు

" కావలి వెంకటరత్నమ్మగారు

మ॥రా॥రా॥ మల్లుల గంగయ్యగారు

" పోచిరాజు రాజేశ్వరరావుగారు

" శ్రీసుగంగమ్మగారు చాతాన్ రోడు మద్రాస్, మోత్కేర

" నూతి రామమూర్తిగారు

" కొండాడ సన్యాసిసుబుద్ధిగారు

" శ్రీ రాజా విక్రమదేవ వర్మగారు

" [illegible] లక్ష్మీనరసింహం పంతులుగారు

" [illegible]పల్లె రాజేశ్వరరావుగారు

" [illegible] శివరామయ్య భక్తగారు

" [illegible] సూర్యనారాయణ నాయుడుగారు

" [illegible] సజ్జనరామమూర్తిగారు

" [illegible] లక్ష్మీనారాయణగారు

" జయంతి లచ్చన్నపంతులు గారు

" వేటమూరి సీతారామశాస్త్రి గారు

" కోట్ల కృష్ణమూర్తి శ్రేష్ఠి గారు

" తిత్తి బలరామయ్య నాయుడు గారు

" తిత్తి జానకీరామయ్య నాయుడు గారు

" అయినాల పాపనయ్యనాయుడుం గారు

" మేడిమి వెంకటస్వామి గారు

" శ్రీ జనార్దనపాత్రి ఖడ్గంగా గారు

" చెట్టి అప్పలస్వామినాయుడు గారు

" మజ్జాంబారు శ్రీనివాసరావు పంతులు గారు

" పోట్నూరు జగ్గారావు గారు

## ఆంధ్రలక్ష్మి మొదటిసంపుటము.

ఇందు రుక్మిణీ వాసంతి నవలలును, నీతి మత సంఘాది విషయిక లేఖలు, కథలు, వ్యాసములు, పద్యములు, పాటలు, మంగళహారతులు మొదలగునవి గలవు వెల రు 2.0.0 పోస్టేజి ప్రత్యేకము ఆంధ్రలక్ష్మి చందాదారులకు సగము వెలకే ఇయ్యబడును.

ఆంధ్రలక్ష్మీ ప్రెస్

# శ్రీమతి కల్లేపల్లి వెంకట రమణమ్మ

పత్రికాధిపురాలు

## విషయసూచిక.


| | | |
|---|---|---|
| 1 | ప్రార్థనము | శ్రీయుత కల్లేపల్లి శివరామయ్యగారు |
| 2 | బాలనీతికథ | పత్రికాధిపురాలు |
| 3 | [illegible] | [illegible] |
| 4 | [illegible] | [illegible] |
| 5 | ఉషాపరిణయము | శ్రీయుత కల్లేపల్లి శివరామయ్యగారు |
| 6 | శకుంతల | శ్రీమతి [illegible] మత్మగారు |
| 7 | స్త్రీ—మాతృభాష | శ్రీ [illegible] శ్రీశైలంగారు |

# విజ్ఞాపనము.

సోదరసోదరీ మణులారా!


భగవంతుఁడు జీవకోటిలో సర్వోత్తమ మగు మానవజన్మ నొసంగినందులకు, ఆతని రూపమగు దేశమునకు యథాశక్తిని సేవజేయుటయే కృతజ్ఞతయను నమ్మకతో దేశాభిమానము, సంఘాభిమానము, మున్నుగాగల స్వాభిమాన పూర్వకమగు భక్తితో నీపత్రికా నిర్వాహణోద్యమమును ప్రారంభించితిమి. మాయుద్యమము నందభిమానము గలవారు పోషకులుగను సహాయులుగను, చందాదారులుగను, వ్యాసలేఖకులుగను, గత సంవత్సరమంతయు మాకు సాహాయ్య మొసంగినందులకు మేమెంతయు కృతజ్ఞులము. అటుల మాకు తోడుపడుచుండినవారు రెండువందలకన్న నధికముగ లేరు. వారివలన లభించుద్రవ్యము మాకగుచుండు కర్చులకైనను చాలదు. అయినను వారిని మాత్రమే నమ్ముకొని వ్యయప్రయాసముల కోర్చి భగవంతునిపై భారముపైచి పనిని యథాశక్తిని సాగించు చున్నారము.

అరెండువందల చందాదారులలో నీరెండవ సంవత్సరము మా యాంధ్రలక్ష్మి యందభిమానము గలవారు తామీయ సంకల్పించుకొనిన భృతులను మనియార్డరు మూలముగ నంపగోరితిమి. ఇష్టములేనివారు దెలుపవలెనని ప్రార్థించితిమి ఈ రెండు విధములలో నెద్దానినైన జరుపని వారికి వి. పీ. గా సంచి నంపెదమనియు త్రిప్పివేయక స్వీకరింపఁగోరెద మనియు, వడేవ

చే ప్రార్థించితిమి. వారివారి యభిప్రాయములకు కనుంగొన
నారునెలలు వేచియుంటిమి. కొందఱు మనీయార్డరుద్వారా ద్ర
వ్యమునంపియు కొందరు పత్రిక నీసంవత్సరము తమకు పంపవల
దని యుత్తరములను వ్రాసియు మరికొందరు మేమంపిన సంచి
కల త్రిప్పివేసియు తమ తమ యభిప్రాయములను వ్యక్తపరచి
నందులకు వారికెల్ల మాకృతజ్ఞతా పూర్వకవందనము లర్పిం
చుచున్నాము. తక్కినవారేమియుం జేయక మేమంపిన వైనసం
చికలును స్వీకరించిరి. అందువలన వారికి మనీయార్డరుగా సొ
మ్మున పుటకు తీసుబడిలేక పోయియుండునను నూహతో వీపీ
గానంపితిమి. కొలది మందిమాత్రము స్వీకరించిరి. కొందఱు తిరు
గఁగొట్టిరి. మరికొందరు ఇంటిమేమము మాత్రము పుచ్చుకొని మి
న్నకుండుటచే పోష్టువారే మాకందజేసిరి. మేము పంపుకొనిన
డెబ్బది వీ. పీలలో నిట్లుతిరుగవచ్చినవి యేబది. త్రిప్పివేసిన వా
రందరును ఘనా ఘనా మనుష్యులును ధనవంతులును. అగుటచేత
మిదివరకు స్వీకరించిన సంచికలతాలూకు వర్షసంవత్సరపు చం
దానైన పంపివేసినరేమో యని వేచియుంటిమిగాని ఇదివరకె
వ్వరును నటులగావింపరైరి. ఇక మాయుద్యమము నిర్విఘ్నము
గ జరుగుటకు మార్గమెయ్యది? మాయుద్యమము సందర్భమూన
మగల సోదరసోదరీమణులందఱును తమతమ స్నేహితులను
పోషకులుగనో, సహాయులుగనో, చందాదారులుగనో తో వ
నుసటుల ప్రోత్సహించ కోరుచున్నారము.







# ఆంధ్రలక్ష్మి.

మ॥ శ్రీ గమ్యంబుగ నాంధ్రదేశ మహిళా శ్రేణికత్యోద్భవమై
నారీలోక శుభాగతాంధ తమసా జ్ఞానార్క విజ్ఞానమై
ధీరోదార వివేకముఖ్య సుగుణాధేయంబునై యింపు సొం
పారగ వర్ధిలి "ఆంధ్రలక్ష్మి" నుతమై యాచంద్ర తారార్కమున్


| సంపుటము 2. | బరంపురం, గంజాంజల్లా. జూలయి 1923 | సంచిక 7. |
| --- | --- | --- |




# ప్రార్థనము



ఉ॥ దీనదయాపరా! నిను, మదీయ హృదాలయసీమయందు ల
క్ష్మీనిలయంబువన్నిలిపి * సేరలోవర్పగ గోరుచుందు నే
గాని, మనంబు నిశ్చలతగల్గి * వివిక్తలవృత్తి నుండదో
దానవవైరి! దానిని, య * థావిధినిల్పుము లోకనాయకా!

చ॥ పరమదయాబ్ధివై, పతిత * పావననామము నూనినాడ వా
తరుణమునందు నన్నునకు * దారుణపాపిసెయుంగ విస్మృతా
తురపడనేల నన్ దురిత * దూరునిజేయుము, చేయలేనిచో
నరమునుశేల వేగ బిరు * దాంకము వీడుము లోకనాయకా

# బాలవినోదకథ.

ఒకపల్లెయందొక కాఁపువాఁడు తనభార్యతోఁ గాపురముండెను. వాఁడు మిగుల దరిద్రుఁడగుట నిత్యమును వానిభార్య అడవికిఁబోయి చీపురుగడ్డి గోసికొనివచ్చి దానిని చీపురుకట్టలుగఁ గట్టి వానికొనలయందు ముద్దవలెనుండు పూతికలనెల్ల నూడునటుల తమయింటియెదుట నుండు నొకచెట్టుబోదెకుఁ గొట్టి శుభ్రమైన చీపురుగట్టలను తన మగని చేతికిచ్చుచుండెడిది. వాఁడును ఆకట్టలనన్నిటి నాసమీపమందలి యొకపట్టణమున నమ్మి అందువలన వచ్చు మూల్యముతో దారాపుత్రాదులను పోషించుచుండెను. ఆకాఁపువాని భార్య చీపురు పూతికలూడునట్లు నిత్యమును గొట్టుచుండు చెట్టుపై నొక బ్రహ్మరాక్షసి చిరకాలమునుండి వాసము చేయుచుండెను. అది యాచెట్టునాశ్రయించి యుండుటచే కాఁపుది చీపురుకట్టలతో గొట్టునపుడు దెబ్బలన్నియు నాబ్రహ్మరాక్షసికే తగిలి బాధింపుచుండును. దానికి కాఁపుదానిని చూచిన భయముగా నుండెను. అందువలన నొకనాఁడు పట్టణమున చీపురుకట్టల నమ్ముకొని తిరుగా తనపల్లెకువచ్చుచుండు కాఁపుదాని భర్తను గ్రామమునకు సమీపమున నొక యేకాంత స్థలమున బ్రాహ్మణరూపముతోఁ గలిసికొని వాని భార్య చీపురుకట్టలతో నాచెట్టుఁగొట్టకుండు నటుల నాజ్ఞాపింపఁ గోరెను. అంతలకా కాఁపువాఁడు వేరొకచెట్టు సమీపమున లేదనియు, తమ వృత్తిని మానినచో దరిద్రము వలన తిండిలేక తాను తనదారాపుత్రాదులును మలమల మాడి చావవలసి

వచ్చునుగాన తనభార్య చేయుచుండు పనిని వాక్రుచ్చఁజాల నని యు జెప్పెను. అంతట నా బ్రాహ్మణుఁడు తానావృత్తము నా శ్రయించుకొని యుండు బ్రహ్మరాక్షసి ననియు, చిరకాలము నుండి దాని నాశ్రయించుకొని నిరపాయముగా నుండుటచేనా వృక్షమును విడువఁజాలననియు, దెబ్బలకుఁ దాళఁజాలననియు నాకుఁ బ్రాణమిచ్చినని ధనవంతుని గావించెదననియు చెప్పెను. ఎట్లన నేనీసమీపమున నుండు నొకరాజుగారి భార్యంబట్టి బాధించె దను ఎట్టిమాంత్రికులయినను నన్నువిడిపించఁజాలకపోదురు. అంతట రాజుగారు నన్ను విడిపించి తనభార్యను కాపాడు భూ తవైద్యునకు గొప్పబహుమానము నిచ్చెదనని ప్రకటింతురు. నీవు భూతవైద్యుని వేషముతో నచ్చటికి బోయి రాజుగారి వలన నీ కు వలయునంత బహుమానము నిర్ణయము చేసికొని నేనావ హించియుండు రాణికడకేగి మంత్రించి విభూతిజల్లుచున్నటు ల నటింపుము. నేను నిన్ను మరచియుండునుగాన కొట్టవచ్చెద ను. వెంటనే ఆమె చెవిలో నేను చీకట్లమ్ముకొను కాపు వాఁడనని రహస్యముగా బల్కుము. వెంటనే నేను భయపడినట్టు నటింపుచు పారిపోయెదననియు నని విమ్మనియు ప్రార్థించెను. నీవునన్ను పొమ్మనుము. నేపోయెదను. అపాయమై నీసందల తో నాపట్టణమ్మున నొక దివ్యభవనమ్మున నీదారాపుత్రు లతో సుఖింపుచుండుము. నేను వేరొక రాజుగారి భార్యంబట్టి కొని పీడించెదను. అదటికి మాంత్రికుఁ నీపు రాఁగను వచ్చిన నా

చంపివేసెదను అని చెప్పెను. పిమ్మట బ్రహ్మరాక్షసి చెప్పిన సంగతులన్నియు జరిగెను. కాపువాఁడు ధనవంతుఁడై సుఖముగ నుండెను.

బ్రహ్మరాక్షసి వేరొక రాజుగారి భార్యంబట్టి పీడింపఁజొచ్చెను బాగుచేయువారికి గొప్పబహుమాన మిచ్చెదనని ఆరాజు ప్రకటించెను. చుట్టున్న దేశములనుండియు వేలును, లక్షలును గాభూతవైద్యులువచ్చిరి. ప్రతివాఁడును ఆబ్రహ్మరాక్షసిచే నవమానింపఁబడి నాచేతఁ గానేరదని పారిపోవువాఁడేగాని బాగుచేయు వాఁడొక్కఁడైన లేఁడాయెను. ఆరాజుగారీ రాజుగారి భార్యనుఁ బట్టిన బ్రహ్మరాక్షసిని పారదోలిన కాపువాఁడు కలఁడని విని వీనిరాకకై పలుమారుచే కబురంపెను. గాని బ్రహ్మరాక్షసి మొదటనే మందలించి యుండుటచే భయపడి కాపువాఁడు వెళ్లుటకు సాహసింపలేకపోయెను. తుదకారాజుగారీ రాజుగారి యొద్దకు వీనినిబంపుమని రాయబారమంపెను. రాజుగారు వెళ్లుమని బలాత్కరించిరి బాగుచేయలేకున్న తామిచ్చినదంతయు తిరుగాపుచ్చుకొనుటయే గాక శిరచ్ఛేద మొనరించెదమని భయపెట్టిరి. అప్పుడు కాపువానికిటు నుయ్యి అటుగొయ్యి ఆయెను. వెళ్లిన బ్రహ్మరాక్షసి చంపును. వెళ్లకున్న రాజుచంపును. ఎటులైన చావుతప్పదుగాన నొక యుపాయమాలోచించుకొనెను. ఆరాజుగారి యొద్దకేగెను. బ్రహ్మరాక్షసిచే నావేశింపఁబడిన యామె వీనిపైబడిమర్దింపు మ నిక్కడికినివచ్చి

తినా యని గద్దించెను. అంతలకా కాపువాఁడు చేతులుజోడించి స్వామీ! 'నాభార్య చీపురుకట్టలతో నన్నుకొట్టినది. ఇచటికి పరువిడి వచ్చితిని. చీపురుకట్టలు బళ్లతో పట్టించుకొని నిన్నును నన్నును కొట్టుటకు వచ్చుచున్నది. ఎట్లైన నన్నురక్షింపుమని ప్రార్థించెను. అంతలకా బ్రహ్మరాక్షసి 'నీగతినీవు చూచుకొమ్ము. నేను పారిపోయెద'నని రాణిని విడిచిపెట్టి పోయెను. రాణిస్వస్థురాలయ్యెను. రాజుగారు కాపువాని మెచ్చుకొని అపారమగు బహుమతులనొసంగిరి. ఆధనముతో నిజపురంబునకేతెంచి అచలరాజుగారి వలన మెప్పొంది తనాధిక్యతచే ధర్మార్థకామ మోక్షంబులను చతుర్విధ పురుషార్థములను నైహికాముష్మిక సౌఖ్యంబులందెను.

---



గులాబిపువ్వు

# స ర ళీ

గీ॥ ధనమె మూలంబు హింసాద్య • ధర్మములకు
ధనమె హేతు వసత్యాద్య • విషయములకు
ధనమె దుష్కృత్యములకు కా • రణము గాన
ధనమునకు నాసజెందరు • ధర్మపరులు.

గీ॥ పాప కార్యంబులకునెల్ల * ప్రాపు ధనము
హింస మొదలగుకర్మల * కిల్లు ధనము
అనృతమున కాలవాలంబు * నగును ధనము
అట్టిధనమున కాసింప * నర్హమగునె!

"అక్కయ్యా! నిశ్చయముగ దశమినాఁ జానకీ పరిణయము నేర్పరచితివా? ఆహా! నిశ్చయపరచితిని. నీవీకార్యమెట్లు కొనసాగింతువో యని భయపడుచున్నాను. తమ్ముడా! నీతో కూడ కార్యానుకూలురఁ గొందరిని గొని రావలెఁ జుమీ. దీనియందేమి ప్రమాదించినను మనజీవితాశను వదలుకొనుటయే జరుగవలెను. చాల జాగ్రత్తగా నాలోచింపుము. తగుకార్య చతురుల నీకార్యంబున నియోగింపుము. అక్కయ్యా! నీ వింతగ చెప్పవలెనా! నేనీసంగతులనెల్ల ఆవిమంశియు గుర్తించి తగు జాగరూకత వహించియుంటిని. గాని నేనుకూడ మీతో నుండవలెనా? లేక సరళ వెనువెంటఁజని సఫలమనోరథుండనై శుభవార్త నెరిగించుటకిచట వేచియుండవచ్చునా?" అని సంభ్రమోల్లాస వికసిత వదనుఁడై భృకుటితలంబు నెగురవేయుచు ప్రశ్నించెను.

# సరళ:

ఆయువకుని స్థూలకాయము, మిట్టనుదురు, కుఱుచబాహుళ్లు, గండుమొగము, పాఱపళ్లు; కాకాసురునిఁ గేలియొనర్పు దేహచ్ఛాయయు, అవశ్య కార్యమనుకూలంబుగ నెరవేర్చిన తెఱంగున హాస్యంబునఁ దేలియాడుచుండెడి నవ్వటియా గనువ్యాముని సౌందర్యగరిమ మఱి యతిశయముగఁ బ్రకాశించుచుండెను. లోకమునంగల దుర్గుణములన్నియు న్యాసంఘ పరిశ్రుతములై ప్రోవుపడి యాతని నాశ్రయించినవో యన నాతని వదన మేహ్యాకారతఁ వెడలఁగ్రక్కుచుండెను.

ఆతనిచెంత నొకకుర్చీపై జవ్వని యొకర్తు ఆసీనయై యతి కుతూహలమున నాతని మధుర వాక్కులనాలించుచు సమాధాన మిచ్చుచుండెను. మన చిరపరిచితయగు రజనియే యీ జవ్వని. ఆమె సరస నాసీనుఁడైన వికృతాకారుఁడామె సహోదరుఁడు.

సౌభాగ్య తరమున నాలోచనా మందిరమున వారిద్దరేదియో గూఢ వ్యవహారమును ప్రసంగించు కొనుచుండిరి.

రజని:— తమ్ముడూ! పొరపాటున నైన నట్లు చేయరాదను మీ. చేసిన, నీవును నామెయుంగలసి నిచారిశ్శైన నేగితిరని మీ బావగారను మానింతురు. మన కీవిషయంబున నేమియుఁ దెలియని రీతి సంచరింపవలెను. ఆసమయంబున బ్రవాహములుగఁ గన్నీటి ధారలు గార్ప యమృతాంజనములకన్న నెక్కుడు తీక్షణంబులగు వస్తువుల నేమైన సహాయ్యంబుగ రొంటిని

కొని కపటదుఃఖ మితరుల కాశ్చర్యముగు నటుల మఱఁబ్రేమతత్త్వముఁ బ్రకటించి కార్యసిద్ధి నొందవలెనుగాని మందబుద్ధుల క్రియ విఫల మనోరథులమై లోకమున నిందపొందుట మనకుఁ జెల్లు, సింగరీ! ఏమి మిన్నకుంటివి? నాయుపదేశము నీకురుచింపలేదా!

సింగరి:— అక్కయ్యా! రుచింప కేమి. నీసూక్ష్మజ్ఞానంబున కలరి సిగ్గిలుచున్నాను. నాకీముందాలోచన స్ఫురింపకునికి వారలతో వచ్చెదనని మాటనిచ్చితిని గాని నీవుచెప్పిన రీతి నట్లొనర్చిన లోకాపవాదంబు తప్పను. ఏమి చేయుటకుఁ దోఁచకున్నది..

ర:— తోఁచకుండుట కిందేమిగలదు. వారలనేవధించి, ఏతుప్పలచాటుననో లేక ఏముండ్లపొద మఱుగుననో పారవేయుదము. నీవు రాత్రియము వెళ్ళుట యనర్థదాయకము సింగరీ! వధించి మహీతలంబున నెచటబారవైచినను బయటబడక మానదు. కళేబరమునకు బరువుకట్టి యేనదిలోనైనఁ బారవైచిన మనకు శ్రేయస్కరము. ఒకవేళ వారలకంటఁ బడినను వృద్ధవివాహమున కంగీకరింపక యామెయే నదిలోఁ బడెనని లోకమనుకొననుగాన నట్లు చేయుటయే యుత్తమము. అట్టి యేర్పాటొనర్పుము. వారలలోను మనలోను తప్ప నీ రహస్యమెవరులకు తెలియరాదని నొక్కిచెప్పుము.

సిం.— సరియే అన్నియు నొనర్చెదఁగాని వారల కిదివఱకు పల్లకి నొక నిగూఢ స్థలమునఁ జేర్చుటకే నలుగురికి నాలుగువం

దల హూవ్యంబుల కేర్పాటొనర్చితిని. ఈకార్యభారంబు గూడ వారిపై మోపిన నింక నాలుగువందలనైన నొసగిన గాని కార్యాను కూలంబుకా జాలదు.

ర:— ఓహో! ఈమాత్రమునకే యింత ధనము వెచ్చింపవలయునా? ఈవ్యయమునకు నెనిమిది వందలు గావలయునా? చాలు చాలు. నీకీ మరాళోపాతకు లెచటం బ్రత్యక్షమైరి.

సిం:— అక్కయ్యా! అట్లంటివిగాని మన మూహించుచున్న ఈకార్య మెంతభయానకమైనదో స్మరింపుము. హత్యనొనర్పుట న మాటలా. ఎంతనమ్మికగల వారి కెరిగించి సహాయమపేక్షింపవలయునో గుర్తింపుము. ఏమి! నేనంత మూర్ఖుండనై యింత మొత్తము వెచ్చింపందలంచితినా! వ్యవహారము పట్ల ధనమునెత్తై వెనుదీయుట కార్యవాదుల లక్షణముగాదు. ఇంతధనమున కాసించియే గదా వారు నేను గూడ నీఘోరకృత్యంబున కంగీకరించుట.

ర:— సరియే. అటులనే కానిమ్ము. నీవుమాత్రము తప్పక సోదరిని, జననిని, మొదలగు కొందరి బంధువులను వెంటనిడికొని నవమినాటి యుదయమునకో లేక మధ్యాహ్నమునకో తప్పక నరుదెమ్ము. ఇంతలో నాగదికవాటము తెరువంబడి దేవతామూర్తింబోలు బాలికామూర్తి లోనికి విచ్చేసెను. వసినంగ మారిపోయెను ఆ తీంగెం బోడి వినయ వినమ్రయై «అమ్మా! మీ పరిచితులు కొందరరుదెంచి మీకై వేచియున్నా" రనెను.

శ:—సరళా! నేనిక్కడుంటినని యెవ్వరు చెప్పిరి. వండనలె, వచ్చిన వారికి నిలుపుడని, నాకై యిటకరుదెంచితివా?

సరళ.—చాపవేసి వారల కూర్చుండ నియోగించి తమకై మేడ యంతయు వెతికి వేసారి, యెచ్చటను గానరామి నిచటనుందు రేమో యని యరుదెంచితిని.

ర.— మంచిపని చేసితివి లే. ఏమైన రహస్యంబులు ముచ్చటించు కొందుమేమో యని యెల్ల వేళల మమ్ముఁ గనిపెట్టుమనే యుండెదవు. ఒక్కొక్క తరి పరధ్యానమున కన్నుమూసితి నేని వేటకుక్కంబోలె నాజాడ పసిబట్టి యరుదెంచు చుందువు పిశాచీ. పొమ్ము. నేను వెడలెదను లే. అది యేమి పాపమోగాని నిన్ను చూచిన నాకు శరీరమంతయు భగ్గున మండును.

ఈకఠినోక్తుల కాచ దరిద్రపన వదన మించుక కళావిహీనమ్మయ్యెను. పరపురుషుని చేత నకారణంబుగ గద్దింపఁబడుట యన నెంతటి యవమాన కరము. అయిన పాపమా బాలిక యేమిచేయఁగలదు: విషన్న హృదయయై పొరలివచ్చు మనోదఃఖమును నశ్రుధారారూపమునఁ గ్రక్కి యచ్చోటు విడచెను.

సిం:— సోదరీ! పాపము సరళను జూచిన జాలియగు చున్నది. ఆమెను వధింపనేల? ఆవృద్ధ మర్కటము వాఁతనైదిన లాభించదా. అతఁడు చిరకాలముననే తనజీవితమును చాలించఁగలఁడు. ఆస్తియంతయునీమె కై వశమగును. అది మనదిగాదా?

ర:— తమ్ముఁడూ! మరల పెడత్రోవఁ ద్రొక్కుచుంటివా? అది

యేమి మాయయో గాని యూహాతీతింగాంచిన వారికెల్ల మతి భ్రంశము గను మొన్న మీ బావగారి నీవు యేమికొఱకు ప్రార్థించుచుంటివో ఆయన మంత్రముచేఁ గట్టుబడిన వానివోలె మాట మాటయుఁ బల్కలేక నిలువఁ బడిపోతిని. ఇంతలో నేనచటకుఁ బోయితిని, వారించెడ జంర్మూనిలము భంగి నాలోక వారిని పుగను చెరి యొకమూలకు నెట్టినది.

సిం:— అక్కయ్యా! నీప్రిజ్ఞ యట్టిదియే గాని నామాటకు సమాధాన మియ్యవేల.

ర.— సింగరీ! నీకేమి మతిలేదా? ఆముదునలికి నలుగురు పుత్రులున్నసంగతి నెఱుంగవా? అట్టియెడ నీమెకేమి యాస్తివచ్చును. వచ్చినను మనకిచ్చునా. ఎందరు పితంతువులు పునర్వివాహము నర్చుకొనుటలేదు. ఎందరు కులటలై విటులకు సర్వస్వము నర్పించుటలేదు. అదియుంగాక ఈమె మాతామహి వత్సరంబునకు రెడువేలా దాయము వచ్చు భూవసతి నీమెకొసంగికాలము చేసినది. ఆయాస్తి ఈమె అనంతిరమునగాని మనకురాదు. తెలిసినదా ఇందలి రహస్యము. అందుకై యింతదూరమాలోచింప వలసి వచ్చినది.

సిః— ఓహో! అట్లనా. తెలసినది. గాని నిశ్చయముగా నాకామొత్తము నొసంగెదవు గదా?

ర:— సోదరా! నన్ను మానింపు చుంటివా? పాపమా యుమాయకుఁడగు వృద్ధుఁడు నాలుగువేలు బంపెనుజుమీ. ఆనాడే

నేను మీ బావగారి సన్నిధి యాజ్ఞను తీసుకొంటిని. మీ యిరువురకుం జెరిపెదమని మొట్టమొదటనే నిశ్చయించితిని.

సిం:— ఇక చెప్పవు!

ర:— రంగీ. నీవు రెండువేలు కట్నము మొసంగి యెట్లయిన నా మోహన కుమారునకు రంగి నొసంగవలెనియే కాని యా తాపత్రయ మంతయు. సరళయున్న మోహనునకు రంగిని చేసుకొనడు. సరళ యన్న వాని కపరిమిత వాత్సల్యము. సరళ రంగికింగూడ కంటక ప్రాయముగ నున్నదని తెలిసికొనుము. ఇన్ని లాభములు సరళ యనంతరము మనకుగల్గును. సరళయున్న నున నైహికసౌఖ్యము సున్న. పారమార్థిక చింతం గట్టిపెట్టుము. ఆది నవీన యుగమునకు పనికిరాదు. ఆబాలగోపాలము సరళ సుగుణంబులనే వినుతింతురు అది నా హృదయమును దహించుచున్నది. తమ్ముడూ! ఎట్లయిన నీవా పాతకిని తునుమాడ్చవలెనునుమా. నీసోదరి మనస్సునకు శాంతి నొసంగవలెను. ఈరెండును నీచేగాక నితరులచే జరుగంజాలవు నీ శ్రేయోభిలాషిణి యగు సోదరి దైన్యావస్థం గుందుచుండ నీకుమాత్ర మేమిలాభము.

సిం:— అక్కయ్యా! నీయాజ్ఞ శిరసావహించెద. బాల్యచాపల్యంబున నడిగితిని గాని నిన్ను మన్నానించిగాము. ఇంక నేమైన సెలవిచ్చెదవా?

ర:— తమ్ముడూ! నవమినాటి మధ్యాహ్నమే యరుదెంచి వ

స్త్రీలు మొగవారివలె నవేవియు కొనవలదనియు, అన్నియు జయపురము నవే నిరతకంఠి చవుకగ కొనవచ్చుననియు మీరా బావగారితో చెప్పవలెను.

సి:— ఓ! అవియన్నియు నీవు చెప్ప నక్కరలేకయే జేసెన. ఇంకనే మైనఁగలవా?

ర:— నాల్గు పేటలుగల చైనాగొలుసు, వడ్డాణము [గిల్టువి] కొనిరమ్ము నవరత్న నాలుపేటల నాను, మంచిముత్యముల హారములు గలవు. గాన వాని నెట్లయిన (శశిపై వంకనిడి) వాని ఘనతలోనైని దానికి భూషణంబు లంటగట్ట వచ్చును చూపకులకు వివాహాలంకారముల క్రింద గనపఱచి మన్ననల గొనవచ్చును ఏమి! నా యుద్దేశ్యము ప్రశంసనీయముగ లేదా? ఏకక్రి) మూన్వ్యర్థకరి' అఘ నాగోత్త్రిని బోలియుండలేదా?

సి:— ఆహా! సోదరీ! ఇంత నిగూఢాలోచనఁ గల నిన్నెంత పొగడినను పొగడవచ్చును. శకుని యపరావతారంబే రజనీ దేవియని చెప్పనొప్పును. కైలువేళ యయినట్టున్నది. నేఁబోయెద. సెలవిమ్ము.

ర:— సోదరా! ఎట్టి కార్య సాగరమునుండి దరిజేర్చి నాకానంద, మొసఁగూర్చెదవో నిన్నే నమ్మితిని. పోయిరమ్ము. అనిపలుకుచు పదిరూపాయల నోటు నొకటి పెట్టెనుండితీసి తమ్మునకొసంగి 'తమ్ముడూ! కొంచెము కాఫీ, ఫలహారముఁ గొనివచ్చెదనుండుము' అని పల్కుచు లోనికిఁబోయెను. ఆపాపాత్ముఁడు

భావనా ప్రపంచమున నోలలాడుచు తనలో నిట్లు తలపోసు
కొనుచుండెను.

"అహో! ఆసౌందర్యమేమి!! ఎంతటిది. కట్టి సౌందర్యఖని
గాంచని వాఁడొక పురుషుఁడా? ఏమైనఁగానిమ్ము. చావనో బ్రతి
కినో, ఎట్లయిన నామెను గూడక మానను. నాకోరిక నెఱవే
ర్చుకొనిన పిమ్మట నామె యనుగులవీయ ననుభవింతును గా
ని స్వలాభము చేఁజేతఁ బోగొట్టుకుందునా? పోగొట్టుకొనక
చేయునదేమి! ఏకైకభోగంబునకు రెండువేల రూప్యంబుల నిడు
దునా? ఏమి చేయుదును. పరిసరారణ్యంబున నొక నిగూఢస్థలం
బున నాసుందరిని నిల్పుడని నా యనుచరులకాజ్ఞ నిడి తెల్లవార
నాయమ కానఁబడకుండుటఁ దెలిసికొని, వదరుచునుండును గర్భ
స్థానంబు జేరి మదభీష్టంబు దీర్చుకొందు. శహబ్బా! నాయాలో
చన యెంత యనుకూలముగ నున్నది.' అని ఆనందాతిరేకం
బున వికృతంబుగ గవ్వలవలె నున్నదంతంబులెల్ల గనబడునటుల
నట్టహాసము చేసెను. ఇంతలో రజనీదేవి యనుచరంబుల నిశాపాత్ర
ల నిడికొని తమ్ముని చెంత కరిగి "సోదరా! ఈస్వల్పాహారంబు
ను స్వీకరింపుము. ఆదయ్య మింటచేయు వంటకములను, ఫల
హారాదులను మ్రింగుచుండును. ఏమిచెప్పుదు నాయవస్థ.

సిం:—అక్కయ్యా! అచిరకాలంబుననే యాపీడవదలునుగదా.
ఇంక విచారమేల. చూచుచుము ఇప్పుడే నాకా యెనిమిది వందలును
నగలనిమిత్తము కొన్ని రూప్యంబుల నొసంగుము. నాచెంత నేమి

యీ సంగతి నీకు తెలుసునుగదా?

కార్యనిర్వాహకులగు జయరాం (పెద్దన్న) యిచ్చిన స్థిర పరచిన తరువాత, నెల్లగును సోకాము పైలాయన మయిన సంగతి ఇప్పటికి గల, తిరుగా మే యీమాను వెనుకబోయెను. వాని కెరంగు జరిగిన సామగ్రులు కార్యనిర్వాహకులు మొనర్చిరో లేదో న్యాయముగా చూచి వారివారి కివ్వవలసిన సొమ్మునిచ్చివేసి న్యాయహారము ఫయిసలు జేసికొని వచ్చెదను. అదియింగాక వారా మొదటి జాలి వహించి విడచి పుచ్చువరేమో యెవరెఱుంగుదురు. ఏమంటు వెంకయ్యా! ఎవరిపనియొడ్డ వారికష్ట దీక్ష యితరులకుండునా?

ర:—— అవును తమ్ముడూ. నీవు చెప్పినది బాగుగనే యున్నది. అట్లనే జేయుము క్రిందిగదికి రమ్ము. ఎనిమిదివందల రూపాయల నోసంగెనని బల్కుచు నాలుగు సోపానంబుల దిగుచుండెను. ఆ వరహాంతకుండు గిన్నెలలోని పదార్థములు, కాఫీ నాఖుపుచేసి జేబునుండి తెల్లనిరుమాలును దీసి ముఖమును తుడుచుకొని ఎవహహ్వా! పాచిక బాగుగ పారినది. రెండు వందలతో పూర్తియగునీ కార్యము నెనిమిది వందలని చెప్పి యాఱు వందలు లాభము పొందితిని. ఏమి నాయదృష్టము. అమూల్య దేవతా సంయోగ మొకలాభము. లాభములపై లాభములను నిట్టివియేగదా. పాపమూ యమాయకురాలు నావాక్య మున్నియు నిజమని అంతఘనమును గుర్తించుచు మన్నది. కాని త

న్నుమించిన మోసగాడనని గుర్తింపకున్నది. సింగముగ గుం గేలత్తకు గుడిని మ్రింగే కోడెలను నటులు తాంసకిరి మధ్య పెట్టుమ నానందించు చుండెగాని తన్నుమించిన నైంద్రజాలికుడు వీడని తెలియ నేరకున్నది. ఇతలో సరసి హా సరసింహా' అనుపిలుపు వినవచ్చెను, ఆ యాత్మస్తుతి పఠనముచేయుచు భావ స్వాప్నప్రపంచమునందుండి బాహ్యప్రపంచమునకు దిగి, వచ్చుచున్నా నని బదులు చెప్పుచు క్రిందకు వెడలెను. సింగరియ్యమును చాతని వలు ద్దపెను. తనమెంత ఘోరకార్యంబు లొనర్చుటకు బాల్పాగడు నో, ఆత్మబంధువుల నైతె మెల్లగ మోసగింప సంసిద్ధుల జేయు నో గమనింపుడు.



ఈ బాలికామణి యొక్క సౌష్ఠవము, ముఖలావణ్యము, శరీరకాంతి మొదలగు వానింగాంచ నింకను వివాహముకాని కన్యకామణి యైనట్లు గానవచ్చుచున్నది. ఈమెయొక్క నామమున్నను, లగ్నము గుట నాలోచింప సౌశీల్యాభిజాత్యంబులు గల రాచకన్నియవలె తోచుచున్నది. ఎటులనైన నీమోహనాంగింగూడి సుఖింపవలెను. ఇట్టిది నా జనకునకును సమ్మతంబనియే తోచుచున్నది. లేనిచో నాపై విరిబాణంబులంబరపి నన్ను మోహాంబుధిలో నోలలాడించునా!

## కీర్తన

మోహనాంగి సౌరుగన్గొని। మోహ మినుమడించెను॥ మో॥

పున్నమచంద్రుని। చెన్నునన్నును। కన్నెమోము; నల్లి
కల్వలుకన్నులు। సన్నలాడి మేనుమేల్మి బంగరు। వయ్యా
రి వాల్జూపు। సహవ్వామూరునితూవు॥ మో॥

ఇంతి చెలులమే। ల్బంతి చెంగలువ। బంతి రత్నముల।
బొంతి నా ప యుసి। యెంతో మోహమున్న దానివలె
వింతగ। వెంతన। చింతతో నున్నది॥ మో॥

ఇందునిభానన। ఇంద్రభోగముల। ఎప్పుడునా కా। నంద
మొనంగునో। సుందరాంగి మోవి పానకంబిడి। యీనా
స్త్రీ రాజ్యంబు। జూరగ నాకిచ్చునో॥ మో॥

ఈభవన మీకన్యాలలామదై యుండుపోవును. ఇవ్వరలో
భూకాంతగారి మేనమామ యగు సత్యనాదుడు గంగా తీరంబున

శపంబునఁ బుచ్చుకొను మాయ నుబూని యీ నాగకన్యక యూఁకొని దన పాణిగ్రహణంబునకుఁ గానిపోయి పెండ్లియాడ్వని యేలుకొంటివి. అటులనే నాగకన్యకామణియు నన్ను పెండ్లియాడఁ గోరినచో యుచితముగాని తెచ్చియుండవలెను. ఈ పాణిగ్రహణంబున కథిపతియు నీవన్నలాడిదియె ధ్రువముండనోవు. మాటలుచుండుటె మానదను.

పరిహాసముగా,

ఉ॥ ముగ్ధలఁ గన్న నీ వవని • ముద్దులఁ బట్టివి? యింటఁ బాయఁగా
నిద్దుర బోవుచుండుననె • నేర్పున నెవ్వరు గొంచు తెచ్చిరో
యొద్దను నిల్చినారిచట • నోఁటిగ నీవు వచింపఁ జేల నీ
యుద్దమునేయి? తెల్పుము ద • యారసముంజలికించి కోపమున్.

ఉష:— ఉ॥ రాజకుమార! బాణుడను • రాక్షస రాట్పుత్రినే; నను
మోహపరా! భోజముఁ గాఁగ్రయింప వర • మొందయ
చేయ విద్యుజ్జ్వాలచేతనం! భోజభవుండు చేర్చెనిను పూవి
లుకా వదలింపఁజాచెనో! రాజకులైక భూషణ!
చి • రానవరింపుము కైకొనుమ్మికన్

(ఉషా అనిరుద్ధుల సంవాదము.)

ఓ వారిరుహాక్షి! నీ వెవ్వరి • ముద్దుపట్టివే
ఎవ్వరు లేనిచో నొంటిగ నీ • వేలయుంటివే ॥ఓ॥
జోహారు! రాకుమార! నే రాచ • సుందరాంగిని
మోహించి నిన్ను పెండ్లియాడ • మదియెంచుకొంటిని ॥జో॥
చాల్చాలు నేవరాంగనలను • నమ్మలేను నే

వాత్స్యాయనులాండి! వసులగోర • పాపముబ్బతే ॥వృ॥
ఓపన్నకాడ! సేయుకన్యక • నోర్మ్రోడగా
యోవనంబు ముడుపు గట్టితి • నార్యయాజ్ఞపై ॥జో॥
దైవేయశాత గూడనాకు • తపన గోమతీ
మాతాతమ్మాకొరి ఖాతు • బానకా గూడునే ॥వృ॥
గాంధర్వవిధిని పెండ్లియాడి • కలసియుండదము
మందసంబోనర్చు నాడు • వాంఛ దీర్పుము. ॥జో॥

అని:—— గాంధర్వవివాహము శాస్త్రసమ్మతమే. నాకును సమ్మతమే. న్యాయాన్యాయ విచక్షణా విరహితుండును, బల గర్వితుండును, (బాణా)గ్రేసర చక్రవర్తియు నగు నీతండ్రికి గతి తెలిసిన సైరించునా? మాతాతకును నీతండ్రికిని బద్ధవైరమని యెఱుంగవా?

ఉష:—— నాథా! వారివారికిగల విరోధముల జోలిమనకేల. మనలో? మనకు విరోధము లేదుగదా! నిన్ను నేను హృదయ పూర్వకముగా వరించితిని. ఏలనాతండ్రి అభ్యంతర పెట్టును దుష్యంతుని వరించిన, శకుంతలను కణ్వుడు కాదనెనా? సత్యవంతుని వరించిన సావిత్రిని తండ్రి పనుజేసెను.

అని —— నీతండ్రి నిన్ను వేరొకనికిచ్చి వివాహము చేయదలంచి యుండెనేమో?

ఉష:—— నాథా! పతివ్రతలకు నాథుడొక్కడే త్రికరణశుద్ధిగా నిన్ను వరించితిని. అన్యులనొల్లను. నామనోరథంబు నీవేర్పు

టను పార్వతీపరమేశ్వరులును, బ్రహ్మాదికిరాతులైనను నాన్నగారు సాతం
టిని యంగీకరింపజేసి యూరకుజన కల్యాణము నిపితామహులా
కొ కల్యాణము.

అని:— ప్రియసఖీ! నీవంటి సుగుణవతులును, యుక్తి
యుక్తులును గాన నంగీకరించితిని నీకు. (మీ తాతగార్లు నేమి చే
యుగలరు? ఈసూత్రమునకు నాపితామహులకు కేల (శ్రీహరి? సన్ని
ధింప నారాయణునకైన నలవి కాదని నమ్ముము.

ఉష:— ప్రాణనాథా! యిప్పటికి కృతార్థురాలనైతిని.

[సిగ్గు నభినయించును]

అని:— ప్రేయసీ యిదియే పాణిగ్రహణము (కేలు కేలంగీలించి)
మోదమునొందుము.

(ఇద్దరు నిష్క్రమింతురు.)

జంత్రములు మంగళధ్వనులతో నిటుల పాడును.

మంగళంబు పాపసూదరికిని। మారజనికుమారకునికి
గంగాధరుడర్ధాంగనారూపుడు। భృంగివాహనసంగుడౌను గుణ॥మం
బ్రహ్మాదికాపురనిలయునకు। నారాయణునకు ...
పారిజాతకుసుమధారునకు గోపి। జనమందార శ్రీకృష్ణునకును శుభ॥మం॥
జగములన్నిటికి జననియౌ శ్రీ। నగకులాధిపుని ప్రియపుత్రి
భగవానునకు సోదరి గౌరి పతి భగవతి భారతి పార్వతియును శుభ॥మం

(ఇది ద్వితీయాంకము)

# స తీ హి త ము.

—:0:—

(వెనుకటితరువాయి)

ఇందిర!— సుగుణా! నిన్న నెఱిగించెదనన్న నితిహాస మెఱిగింపుము. అప్పడే నీవనుదెంచి పదినిమిషంబులాయెను. నీవు నాచెంతనున్నతఱిగంటలు నిమిషంబుల వలెను, జాములు గంటల భంగిని నడచును

సుగుణ:— ఇందిరా! అదియంతయు భవదీయ స్నేహపూరిత హృదయంబునని గలదుగాని కాలంబునకు మాఱ్పులేదు. భవదీయ నిష్కపట స్నేహభావము నెంతని వినుతింతును. నెచ్చెలీ! నీవెఱుంగని కథయా? అయినను తెల్పెద నాకర్ణింపుము

పండరిపురమను నొకగ్రామంబుకలదు. ఆగ్రామము నవరస ఫలవృక్షములతోడను, వివిధ పరిమళ కుసుమంబులతోడను, శుకపిక శారికాది పక్షిసంతానములతోడను, మృగశాబక సంచారాది వినోదములతోడను, కమల కల్హార పూరిత దివ్యజల తటాకంబుల తోడను అనుపమానమై మనోహరంబుగ నుండెను. ఆగ్రామమున జహ్నుఁడను భూసురోత్తముడు సావిత్రియను సాధ్వినిగూడి జన్మదుఃఖ వినాశకుండగు శ్రీమన్నారాయణ మూర్తిని ధ్యానింపుచు సత్కర్మనిరతుడై జన్మ సార్థకముగుతి పరివర్తిల్లుచుండెను. ఆసజ్జనోత్తముని పత్నియు సకలసద్గుణ విరాజమానయై యింతుల మేలుబంతియై నాధుని మనికెకున్ నుపచర్యలొనర్చుచు పూర్వనారీ పాతివ్రత్యమును మరపించుచుండెను. ఆదంపతులిరువురు పెద్దకాలము గృహస్థధర్మమునన

రవేర్చిరి కాని వారికి సంతానలాభము గలుగమి చింతించి శ్రీమన్నా రాయణుని గూర్చి తపంబొనర్చిరి. ఆవిప్రపుంగవుల తపోమహిమచే వారికొక పుత్రుండుదయించెను, వానికి పుండరీకుడని నామకరణంబు గావించి కడుంగడు గారాబంబున పెంచుచుండిరి. వాడు దినదినప్రవర్ధమానుడై విద్యాభ్యాసము నందారితేరి సకలకళానిధి యయ్యెను. వానికి సౌందర్యవతియైన యొక కాంతను వివాహంబొనర్చి తలిదండ్రులిరువురు పుత్రుని నేత్రపర్వముగ జూచి యానందింపుచు సౌఖ్యయుతముగఁ గాలమును గడుపుచుండిరి.

అట్టియెడ నా పుండరీకుండు పూర్వజన్మకర్మంబున దుస్వహావాసుండై వేశ్యాలోలుండై వచింపరాని దుర్నీతిపాత్రుడై మాతాపితలకు వ్యసనదాయకుండాయెను. వీని దుశ్చేష్టలకు తలిదండ్రులు వగచి పుత్రుని గాంచి 'కుమారా! నీవు కులాచారంబుల నతిక్రమించి దుర్వ్యసనంబుల పాలైతివి. పరకాంతాలోలత్వము నరకప్రాప్తము. గతజన్మాది పుణ్యాపహారము. కష్టముల కాకరము. తోడివారికే హ్యము. తండ్రీ! ఇంట నీకాంత విలపించుచుండ నీవు పరకాంతల జేరుట న్యాయమా? ఎల్లకాలమీ దేహము శాశ్వతమా? మానవజన్మయే దుష్కరము. అందు బ్రాహ్మణజన్మము, పురుషజన్మము మరింత దుర్లభము. అట్టి జీవితమునేల వేశ్యల పాలొనర్చి దుష్కర్ముఁడవై యిహపరజీవితములనేల వినాశమొందఁ జేసెద' వని ఇంకను పెక్కురీతుల సుతున

కీ హితవుఁ జెప్పిరి గాని యాదురాత్మునకు వీరి నీతి పూరిత వాక్యంబులెల్లఁ గర్ణకఠోరములై, వినసహింపరాని దుర్భాషల పగిది నాగ్రహోద్రిక్తుని జేసెను. ఆ దుర్మదాంధుండు జననీజనకుల లక్ష్యము సేయక పలుకరాని దుర్భాషలంబలికి కడకు 'మీకింక నా పురాదేల? మీరుండి యెవరి నిరక్షించెదరు. ఈ దినంబు మొదలు మీ పాడు వాకిట నడుగిడ'నని భార్యనుదీసుకొని వేరొకయింట కాపురముండెను. ఇందిరా! వింటివా ఆవిద్యానిధియగు యువకుఁడెంతలో నెట్లుమారెనో! ఎంతటివారైనను సహవాస దోషంబున దుర్మార్గానలంబరు లగుదురు.

ఇందిర.— అయ్యయ్యో! సుగుణా!! పాపమా తలిదండ్రు లా మూర్ఖుని దుర్మార్గత కెంతవిచారించిరో గదా? ఎప్పటికైన మంచివాడై తలిదండ్రుల నానందింపఁ జేయునో లేక యిట్లేయుండునో!

సుగుణ:— ఇందిరా! వినుము తెల్పెద పాపమా వృద్ధదంపతులు సుతుని క్రూరకృత్యంబులగాంచి మనసొప్పనివారై యెటకేగి పోయి కాలముగడుపుట మేలనియెంచి ప్రయాణసంసిద్ధులై యుండ, కొందరు పరిచయులు కాశీయాత్ర బోవుచు నా గ్రామంబున దిగిరి. ఈ దంపతులు గూడ వారితో కాశీయాత్ర జేయ సంసిద్ధులై పుత్రు నొకసారి గాంచి బోవలయునని యాతని నివాసగృహంబు చేరి తలుపుగొట్టిరి. లోనుండి పుండరీకుండరుణ పుండరీక నేత్రుండై క్రోధంబున వారలకు తలుపు తెరచెను. లోన భార్య సోఫాపైబడి నిద్రించుచుండెను. తనయా! ఇదియే మాకడపాలి

చూపుం మేము కాశీయాత్రకు బోవుచున్నారము. మేము వెడలిన తరువాత నైన యోగ్యుఁడవై వర్తిలుము. ఇదియే మాకడసారి హితబోధన' అని యింక నేమేమో తెల్పుచుండ, చాలు చాలు మీ హితబోధ. కాశికిఁ గాదు కాటికిఁ బోయినను మంచిదియే. ఏమో రాచకార్యమున్నరీతి వచ్చితిరి. ఇంక వెడలుఁడు' అని గభాలున తలుపా పాపాత్ముఁడు వైచెను. ఆవిప్రదంపతులు విగతమోహ పాశబంధనులై పరిచయములను గూడి కాశీయాత్రకుఁ బోయిరి. దురాత్ముఁడు తలిదండ్రుల నవమాన పఱచఁదలంచి, గుఱ్ఱపుబండిమీఁద భార్యనుగూడఁ దీసుకొని, అతిత్వరితముగ జననీజనకులు తన్ను గాంచుచుండ ప్రయాణమొనర్చి కాశీక్షేత్ర సమీపమున నుండు కుక్కుటముని యాశ్రమంబును చేరెను. ఈ కుక్కుటముని మాహాత్మ్యము వర్ణింపనా నలువకైనను తరముగాదు. అట్టి మహానుభావుని చెంతకరిగి 'కాశీనగర మిక్కడికెంతదూరమున్న'దని యడిగెను. ఆకుక్కుట ఋషిపుంగవుఁడు వృద్ధాగ్రేసరులగు జననీజనకుల శుశ్రూషయొనర్చుచు ననవరతమా వృద్ధులకేది వలయునో దాని నాయత్తమొనర్చుచు జననమరణ నివారణార్థమై వారిచెంతఁ గూర్చుండి పురాణపఠన మొనర్చుచు క్షణకాలమైన నాతలిదండ్రుల నెడబాయక యుపచరించుచుండెను. ఇంతకు దప్ప నామహామహునకు వేరేమియుఁ దెలియదు. వారిశుశ్రూషయందే తత్పరుఁడై యుండుటంజేసి యాహారనిద్రాదుల నైనఁ బాటింపడు, సకలదేవతల కంటె మా

తాపితరులని ప్రత్యక్ష దేవతలని భావించి వారి శుశ్రూషవలన జన్మ పావనమగు ననియును గంగాయమునాది పుణ్యనదీమతల్లుల స్నానఫలంబు కంటె జననీజనకుల పాదతీర్థమే పరమపావనమైనదనియును, తలంచినవాఁడై ప్రతిదినంబు సేవించుచు వారి పాదనీరజముల భజించుచు పాదోదకమును స్వీకరించి తరించుచుండెను.

జీవలోకము, తమయందుఁగల ఘోర పాపములనెల్ల గంగా యమునా సరస్వతీ నదీజలంబుల గృంకులిడి యానదులయందు విడచి పోవుచుండ, నావనిత్రయంబు తమయందెల్ల వారువిడిచిన మహా పాతకంబుల వలనగలిగిన మలినరూపంబు బోగొట్టుకొనదలంచి నారీరూపంబు స్వీకరించి యర్ధరాత్రంబున గుక్కుటమునీశ్వరుని పాదసేవఁజేసి విగత పాపులై పోవుచుందురు. అట్టి మహాముని శ్రేష్ఠుఁడాతని నాపాదమస్తకము నొక్కసారిగాంచి "యువకా! నాకు కాశీనగర మెంతదూరమున్నదో తెలియును. మరియు కాశీనగరమునకు క్షేత్రమెందున్నది గూడ నెఱుగను. మదీయ మాతాపితల సేవకన్న నధికంబునే నెఱుఁగ" అనెను. అందులకా యౌవనమదాంధుఁడు దుష్టాంతఃకరణంబు దీపింప "ఇదియేనా నీపవిత్రాశ్రమము! పొట్టకూటికై వేసినదాంభిక వేషమా యిది? కాశీక్షేత్రమెఱుగని నీజన్మయొక జన్మమా! ఛీనీచ (బతుకొక బ్రతుకా!!" అని యీసడించెను సహాంభావంబున నామహాముని నవమానింపుచు నవ్వుచు నచటికరుగుచున్న

కర్మజాలంజేసెను. ఆదినము రాత్రి పండ్రెండు గంటలు కాఁగా తా కాంతులగు మువ్వుర స్త్రీలు కుక్కుటమున్యాశ్రమంబుఁ జేరిరి. పుండరీకునకు నిద్రరామిచే నతఁడు పైఁ గూర్చుండి యుండి యామలిన ఘోరరూపంబులఁ జూచి భీతిల్లి ధైర్యావలంబనుఁడై యేమిజరుగునో యని చూచుచుండెను. ఆ స్త్రీలు మువ్వురు నా మహామునియాశ్రమపు ముంగలి నూడ్చి యలికి ముగ్గులిడి యాయన పాదనీరేజంబులు కడిగి సాష్టాంగ నమస్కారంబు లాచరించి దివ్యతేజోరూపంబులతో వెడలి వచ్చుచుండిరి. పుండరీకుండు వీరినిఁ గాంచి యద్భుతమంది వారింజేరి "మీరు మలినరూపంబులం బోయితిరి. ఇప్పుడు తిరిగి సుందరరూపులై వచ్చుచున్నవారలు. ఇదేమిచిత్రము, ఇందుకు నాకెరిగింప వేఁడెద" నన గంగాదేవి "ఛీ నీచాత్మా! భవదీయ నామస్మరణంబున నేయనేక ఘోర పాతకంబు లొనఁగూడును. ఎన్నిజన్మంబులకైన బాపరాని పాపాత్ముండవు నీకేల నీప్రశ్న. మానవమానంబున నిల్వతగవు పొమ్ము" అని వెడలి పోవుచుండిరి. పుండరీకుండు వారల వెన్నంటిపోయి గంగాదేవి పాదంబులు గట్టిగబట్టుకొని "తల్లీ! నా ఘోరదురితముల నీవె నివారింపఁగలవు ఇంతకన్న నాకు దిక్కెవరు. నాదురితంబుల గైకొన్న నీవె వాని హరింప జాలుదువు. తల్లీ! రక్షింపుము" అని ప్రార్థింపఁగా గంగాదేవి "ఓరీ! క్రూరకర్మా! పాపాత్మా!! మాతాపితృద్రోహీ!!! ఈజన్మంబున నీవు జేసిన పాతకంబులకు లెక్కలేదు. ఆమహానుభా

వుని మార్గముంబుచేత యాతని దర్శించితివి గనుక నేను గన షడిరిమి లేనిపొడ మమ్మ్నిషింపఁబాఁరు. (తనప్రక్క నున్న నా తి పిబాపి) ంగా మెసరవ్వతి. ఈ మెము ముఖ. నేను గంగను నా యొంకు ముమంగువారి పాపంబులఁ బత్తి పోర మొఱ్ఱి మా పా పంబులఁ బాపుకొనుటకై యీ దేవతామూర్తి ప్రచర్యచేసి బాపుకొనుచున్నారము. మొకట మేము పొంది నపుడున్న యం మాలిన్య రూపము పాపపూరితము. ఈ రూపము నిర్మలరూప ము. అని యాతని ప్రభావంబు దెల్పిన పుండరీకుండు నారల పా దంబుల కడనుండి లేచి కేలుమోడ్చి «నదీమతల్లీ! ఆ మహా నుభావుని కిట్టిదటి మహాత్మ్యమేర్పడెనో తెల్ప ప్రార్థించుచు న్న వాఁడనని గంగాదేవి యిట్లనియె «మూఢా! వినుము ఆ మహానుభావుండు ‘మాతృః పరదైవతం’ అనియు ‘మాతృదేవో భవ’ అనియు చెప్పఁబడియున్న వాక్యాను సారము మాతాపి తుల శుశ్రూషజేయుట తప్ప నెఱుఁగడు ఏనియు మాతాపిత రుల కైంకర్యముతో సరిరాదు కోటి యజ్ఞంబులు చేసినను, స ర్వతీర్థంబులు సేవించినను, ఎంతటి వ్రత కార్యంబు లొనర్చినను తలిదండ్రులకు నమస్కరించి నంతనెల్లు ఫలంబునకు సరిగావు.

ఇదిరహస్యము. మహాశిలంబునకన్న భూదేవి శ్రేష్ఠము తల్లి యని యు, గగనంబుకన్న నున్నతస్థానము తండ్రి యనియు నెఱుంగు ము. తలిదండ్రుల శుశ్రూషవలనన శ్రీమన్నారాయణుఁడు ప్ర త్యక్షుఁడై వలయు వాంఛితంబు లొసఁగుచున్నవాఁడు. ఎవఁడ

తలిదండ్రుల నిరాకరించి దూషించునో వాని పాపంబులు పెక్కొ నువాడు రౌరవాదినరక బాధ్యలిహపరంబులబడును" ఈ వాక్యం బులు పుండరీకుండు విని భీతిల్లి "తల్లీ! నా పాతకంబులకు దోవ యేమి. ఎట్లు తరింతును" అని రోదనమొనర్ప గంగాదేవి నిర్భా గ్యా! విలపించుట వలన ఫలితము లేదు. ఇకనైన మాతాపితరుల సేవ నొనర్పుము. దానం జేసి పుణ్యాత్మకుండవు కాఁగలవు నీకష్టంబులెల్ల దీరును జగజ్జనకుండు ప్రత్యక్షమై నీయందనుగ్ర హించును" అనిపలికి గంగాదేవి యమునాసరస్వతుల గూడి వెడలి పోయెను.

పుండరీకుడు పశ్చాత్తాప దావాగ్నిచే ఘోరపాపంబుల నెల్ల దహనమొనర్చి జాయాసమేతుడై తలిదండ్రులగూర్చి వెద కుచు వారిని జేరి వారిపాదంబులకు సాష్టాంగ నమస్కారమొ నర్చి తనతప్పులను క్షమింపఁ బ్రార్థించి బండిపైనెక్కించి కాశీ గయా ప్రయాగ మున్నగు పుణ్యక్షేత్రంబుల నెల్ల వారికి తృప్తి యగు నటుల జూపించి యింటఁజేర్చి అహర్నిశలు వారి కేయే సమయంబులనే యేవస్తువులు వలయునో ఆయావస్తువుల సిద్ధప రచుచు పరిశుద్ధాత్ముడై కుక్కుటమునీశ్వరుని భంగి శుశ్రూష యొనర్చుచుండెను. ఇటుల కొంతకాలము జరుగ పుండరీకుని మ నోనిశ్చలత పరీక్షింప శ్రీమన్నారాయణ మూర్తి దివ్యమంగళ స్వరూపంబున నింట సాక్షాత్కరించెను. పుండరీకుండాసమయం బున జననీజనకులకు పూజయొనర్చుచు పరమేశ్వరునిగాంచియు,

పూజా భంగంబు చేయక అటనున్న యిటుక రాతిపై నాకై నుండవు కమ్మని యా రాతినటు వైచి మాతాపితరుల పూజ యథావిధిం గావించి ముగిసిన తరువాత శ్రీమన్నారాయణ మూర్తిని గాంచి హే జగద్రక్షకా! సర్వేశ్వరా! నా యపరాధంబుల క్షమింపుము. అనియెన్ని యోవిధంబుల ప్రార్థించిన కరుణానాంబుధిం డగు జగన్నాథుండు పుండరీకా! నీమనో నిశ్చలతకు సంతసించితిని. వలయు వరమ్ము గోరుకొమ్మనియె. పుండరీకుండు దేవా! నాకేమియును వరంబువలదు. ఈ జగన్మోహన రూపంబున నెల్లకాలమిచ్చటనే నిల్చి దర్శన మొసంగుచు నన్ను భవసాగరమునుండి దరి చేర్చుమని ప్రార్థించెను. ఆ పురుషోత్తముండటులనే కానిమ్మని యిటుక రాతిపై నిలచిపోయెను. ఇప్పటికిని పండరిపురమున నిటుకరాతిపై కాలూని రుక్మిణీ సమేతుండై విగ్రహరూపంబునఁ గానవచ్చుచున్నారు. చూచితివా! మాతా పితరుల సేవవలన నెంతటి మహోన్నతదవి గల్గెనో! అంతటి పూజనీయులైన జననీ జనకుల నించుకయేని గౌరవింపక యెంతయుహీన జనంబుపగది మతివిహీనుల భంగిఁ జూచెదరు, నెచ్చెలీ! నేటికి కలవిమ్ము. ఇనుడపరాంబుధి గ్రుంకిమదీయ కర్తవ్యము సూచింపుచున్నాడు

ఇందిర.— సుగుణా! చాలబాగుగ నున్నది సుమీ యీకథ నిజముగ జరిగిన దేనా?

సుగుణ.— అవునమ్మా జరిగినదియే యందులకే పండరిపురమున విఠల్ నాథుఁ డిప్పటికి నున్నాడు. అంతవరకు మాత్రము నే నెఱుంగుదును. కలవు

---

# శకుంతల.

మున్ను విశ్వామిత్రుండు ఘోరతపము సేయుచుండ నాతని దారుణతపోవహ్నిచే లోకంబులన్నియు వ్యాకులమందసాగెను. ఎట్లయినను నాతని తపంబున కంతరాయము కలిగింపవలయునని యింద్రుడు మేనక యను నప్సరసాంగన నతని పాలికంపెను. అమ్మేనక దేవేంద్రుని యానతిననుసరించి భూలోకంబునం దపము సేయుచున్న గాధినందనుని పాలి కరుదెంచి, తన యాటపాటలచేతను సౌందర్యాదులచేతను నాతనిని వశపఱచుకొనెను. పరమనిష్ఠాగరిష్ఠుండై యున్న యా గాధినందనుని తపంబంతయును, మేనకను గాంచినంతనే యెచ్చటికిఁబోయెనో యెఱుంగరాదయ్యె. వేయేల! మేనక కాతండు దాసుండై యుండెనని చెప్పవచ్చును. మేనకతోఁ గూడి యుండుటయే యతనికి భూలోకస్వర్గమై యుండెను. ఆమునీంద్రునివలన నామేనక కొకయాడశిశు వుదయించెను. అంత విశ్వామిత్రుండు దనతపంబునకు భంగము గలిగెనని తలంచి మేనకపైనున్న మోహలతనుఁ ద్రెంచివేసి మరలఁ దపోన్ముఖుండై యొప్పెను. మేనక తాఁగన్న శిశువును, గంగాపులినతటంబునఁ బెట్టి యాకులంగప్పి దేవలోకంబునకు బోయెను. ఆశిశువు విశ్వామిత్రుని తపఃప్రభావంబున నెట్టిక్రూరజంతువులును స్పృశింపకయుండెను. అదియుంగాక శకుంతపక్షులు గొన్ని యాశిశువు చుట్టుంజేరి మకరందరసము గ్రోలఁజేయుచు రక్షింపుచుండెను.

ఇటులుండ నొకనాడు కణ్వమహాముని గంగాతీరంబున కరుదెంచి శకుంతపక్షిరక్షితంబగు నాశిశువునుఁ జూచి యత్యాదరంబుతోఁ దన దివ్యదృష్టి నెఱింగి యాబిడ్డ నెత్తికొని తన యాశ్రమంబునకుఁ దోడ్కొనిపోయి శకుంతరక్షితంబగుటచేత, శకుంతలయను నామమును బెట్టి కొందఱు మునికన్యకల నాశిశు సంరక్షణోద్యోగంబున నియమించి యతిగారాబంబునఁ బెంచుచుండెను. ఆశకుంతలయు దినదినప్రవర్ధమానయై శుక్లపక్షచంద్రుని చందంబున విరాజిల్లుచుఁ గణ్వమహామునికి మహదానందమును గూర్చుచుండెను. శకుంతల యుక్తవయస్కురాలై మునికన్యకంబోలెఁ దనకుఁ దండ్రిగాఁ గణ్వుని భావించుచు నాతనియెడల భక్తిఁ జూపుచుఁ బరిచర్యలు సేయుచుండెను. ఇ

టాలుండ దుష్యంతమహారాజు మృగయావ్యాజంబున నరణ్యంబునకు వచ్చి నాఁడు, యచ్చటికి సమీపమునందే కణ్వముని యాశ్రమముండుట యెఱింగి యమ్మునీంద్రుని దర్శించిపోవుదమని తలంచి యచ్చటి కరిగెను.

దుష్యంతుఁ డాశ్రమమునకుఁ బోయినప్పుడు కణ్వుండు లేఁడు. శకుంతలమాత్రమే యాశ్రమంబున నున్నది. అక్కన్యకామణి యచ్చటి పరిచారకులచేత నాతఁడు దుష్యంత మహీకళత్రుండని యెఱింగెను. దుష్యంతుండును నామె సౌందర్యాతిశయంబుల కచ్చెరువందుచు నామెను సమీపించి. "ఏను కణ్వుని సందర్శింప నరుదెంచినాఁడను. అమ్మహాత్ముం డెచ్చటికిపోయెను" నని యడిగెను. శకుంతల "వారు ఋషి తుల్యశ ఫలహారణార్థమై యడవి కరిగినారు. సత్వరముగానే యరుదెంతురు. అంతవరకు నా యొనర్చు నర్ఘ్య పాద్యాదిపూజల నైకొని విశ్రమింపుడని పలికెను. శకుంతల జన్మక్రమం బంతయును, రాజేంద్రు డామెవలన నెఱింగెను. అతని హృదయము చలించెను ఒండొరులకుఁ దమ మనంబులందున ననురాగముప్పతిల్లెను. ఎట్టకేలకు దుష్యంతుఁడు ధైర్యమునఁ బూని యామెతో దన్ను గాంధర్వవిధంబున వివాహ మాడుమని పలికెను. శకుంతల యిటుల ప్రత్యుత్తర మిచ్చెను. "రాజేంద్రా! నేను స్వతంత్రురాలను గాను. నాకు జనకుండయిన కణ్వుం డరుదెంచును. అతని అనుజ్ఞ వడసి నన్ను చేకొమ్ము" కాని దుష్యంతుఁ డామెను జూచి "వరు నన్వేషించునప్పుడు కన్యకకే స్వతంత్రము కలదు. రాజులకు గాంధర్వవిధంబు ధర్మశాస్త్రంబులయందుఁ జెప్పబడియున్నది" అని పలు తెఱంగుల జెప్పఁ, నక్కన్యక నృపతిం జూచి "రాజేంద్రా నీవలన నుదయించు నందనునకు యువరాజ్యాభిషేకంబు గావింతునని నీవు నాకు వరంబొసంగితివేని సమ్మతింతునని" పలికెను. దుష్యంతుఁ డామె కా వరంబిచ్చి గాంధర్వవిధంబున పెండిలియాడి, "తరుణీ! నేను పురంబునకరిగి నిన్ను దోడ్కొనివచ్చుటకు మంత్రి పురోహిత భృత్యనికరంబులను బంపెద" నని చెప్పి నిజనగరంబునకరిగెను. శకుంతల తానొనరించినది దోషకృత్య మేమో యనియు నిఁక కణ్వుం డరుదెంచి యేమనునో యనియు భయమందుచుండెను. అంతలోఁ గణ్వుం డాశ్రమమునకువచ్చి దీనవదనయయి లజ్జాభరితయయియున్న శ

కుంతలను గాంచి సకలమును దివ్యదృష్టిచే నెఱింగి యిట్లు పలికెను. తల్లీ! శకుంతలా! నీవు విచారింపవలదు. నీవొనర్చిన కార్యము ధర్మశాస్త్ర సమ్మతమైనదే. తగినవరుని గాంచితివి, నీవిప్పుడు గర్భంబును ధరించితివి. పౌరవులలో నెంకా దుండగు నొకసుపుత్రుని నీవు గాంచెదవు. ఇప్పలుకులు విని శకుంతల సంతసించెను. శకుంతలగర్భంబు దినదిన ప్రవర్ధమానమై పదియవమాసంబున భరతుండను కుమారుండు జనించెను, కణ్వుండు కుమారునకు జాతకర్మాది సంస్కారంబులు జేసెను. భరతుండు తనబాల్యక్రీడలచే తల్లికిని తాతయగు కణ్వునకును మిగుల ముదము నించుచుండెను. అంతఁ గొన్నాళ్ళకుఁ గణ్వుండు శకుంతలను దుష్యంతుని పాలికి బంపనెంచి యామెకు పతివ్రత యుండవలసిన లక్షణంబులన్నియుం జెప్పి కుమార సహితముగ మునికుమారుల దోడిచ్చి దుష్యంతుని పాలికిం బంపెను.

దుష్యంతుండు నిండుసభఁ దీర్చియున్న సమయంబున శకుంతల కుమారునిఁ దోడ్కొని యాతని సమీపమునకుఁ బోయెను. ఎంతనిరీక్షించిన నాతఁడామె దెసనైనను జూడలేదు. శకుంతల యంతరంగంబున మహీకాంతునకు స్మృతి దప్పినదా? లేక మఱచియుండెనా? యనితలంచి యాతనిని విలోకించి "భూరమణా! నాడు కణ్వాశ్రమంబునకు వచ్చి నీవొసంగిన వరంబులు జ్ఞప్తికిఁ దెచ్చుకొనుము. పౌరవకులాభరణుండగు నీతఁడు నీకుమారుండు, వీని నేలు" మని పలికెను. దుష్యంతుండా యింతిని జూచి, తరుణీ! నీ వెవ్వతెవో యీకుమారు డెవ్వడో నే నేమియు నెఱుంగను నిండుసభయందిట్టి యనుచితసంభాషణ మొనరింపక నీవచ్చిన తెరవునఁ బొమ్ము అనిపలికెను శకుంతల మిగుల చింతించి యిట్లుపలికెను "రాజేంద్రా నీవు లేదనినంతమాత్రమున తప్పిపోవునా? కణ్వాశ్రమమునకరుదెంచి నాకు వరంబొసంగి గాంధర్వవిధి నన్నుఁ బెండిలియాడిన సంగతి మఱచిపోతివా? నీ వెఱుగనని పలికినచో సర్వభూతంబులను సూర్యుండును జూచుచుండలేదా నాచిత్తమును బరిశీలించుటకిట్లు నటించితివో లేక విస్మయముగఁ బలుకుచుంటివో యెఱుంగఁజాలక యున్నాను అట్లు పతికికన్నుల నశ్రువులు గార్చుచు దలవాల్చి నిలచియుండెను ఆసమయమున దై

కాశ్రమమునంచి గగనవాణి॥ ఓ దుష్యంతమహారాజా! నీవీమెనువరించినమాట సత్యము. ఈబాలుండు నీవు జనించినవాడు. ఈతడు కులవిస్తారకుండై రాజిల్లును ఈమె మహాసాధ్వి చేబట్టు" మనిపలికెను అంతట దుష్యంతుడు సంతోషకుండై, యామెనుగ్రహించి భరతునకు యువరాజ్యాభిషేకము గావించెను.

తే॥ గీ॥ తా నొర్చిన కార్యంబు * తాను రూఢిగ
నందు నల్వురు విన్నగ * చించి నంత
మాత్రమునఁ దప్పిపోవునె * మాతృతలంబు
సూర్య చంద్ర నక్షత్రముల్ * జూచుచుండ॥

వేముల చంద్రమతి

## స్తుతి.

చ॥ పరముఁడు దీనభక్తజన • వత్సలుఁ డజ్ఞుఁ ధైర్యవృత్తి
పెం। పరుమగ మెచ్చి సన్నిహితు • డయ్యెకృతార్థుని
జేయలేదెయా। పరమ కృపాకరుండు పశు • పాలుఁ
డు పర్వతరాజు నల్లుడే। సరగున బ్రోచి మిమ్ములను •
సంతతమున్ కృప నేలుచుండెడున్.

## మాతృభాష.

సీ॥ ఆంగ్లేయ భాషను • యందరుఁ జదువుటన్
పరిశుద్ధ మాతెల్గు • పాడువడియె
ఆల్జిబ్రి జామెట్రి • యందరు నేర్చుటన్

ఘనమైన గణితంబు • గంగఁ గలిసె
పరదేశ చరితముల్ • పరిపాటు లాయెను
మనదేశ చరితంబు • మంటఁగలసె
బైబిలు చదువుటె • పరమమోక్షంబాయె
మన పురాణంబులు * మరుగు వడియె
గీ॥ గురుని యాచించి పూజించి * గొను విద్య
మేలు కాదని యింపైన * స్కూలులందు
చదువులను నేర్చు టెంతయు * సౌఖ్యమాయె
ఇంక నేమని దెల్పుదు పంకజాక్ష !
సీ॥ షేక్స్పియర్ డ్రామాలు • చెవుల కింపాయెను
ఆంధ్రనాటకతతి • యడుగు వడియె
యంగు స్కాట్ నోవల్సు • యందమై యొప్పారె
మన యాంధ్ర నవలలు • మసలఁ బాసె
ఒర్జినల్ పోయిట్రి • సున్నితంబాయెను
ధూర్జటి పద్యముల్ • ధూళిఁ గలసె
ఆండర్సన్ రయిటింగు • లాత్మకు ప్రియమాయె
ఆంధ్ర గద్య • గ్రంథమగ్ని జేరె
గీ॥ మన సుశాస్త్రములన్నియు * మానివేసి
హా! ఫిజిక్సు కెమిస్ట్రీలు * నరయుటాయె
తాళపత్రపు పొత్తముల్ * దగ్ధమాయె
గంటమికఁ గాను ఫౌంటెను * కలమువచ్చె

సీ॥ మిత్రవర్గముగూడి • మెలగుటలోఁ గూడ
నాంగ్లేయ భాషయే • యందమాయె
ఇష్టులతోఁ గూడి • తర్కము మాట్లాడ
పాశ్చాత్య భాషయే • పలుకటాయె
చిరునామములఁ బెట్ట • జెలువమీరెడు భాష
పరదేశభాషయై • పరగుచుండె;
కాఫీహోటళ్ళలోఁ • గలియునప్పుడుఁగూడ
నింగ్లీషుభాషయే • యింపుమీరె

గీ॥ మేలువిద్యలు నేర్చియు * చాలఁజదివి
పట్టుమని యొక్కపద్యంబు * పఠనసేయఁ
జాలరయ్యెడు వారికి * జావగలదె
మనస్వదేశంబు దీనతం * గనుచునుండ

తే॥ కాననో భారతాంబరో * కరుణఁబూని
మమ్ముఁబ్రోచియు మావిద్య * మాకునిచ్చి
సర్వవిషయములందు * సంస్కారమంది
వెలుగు నాంధ్రమె * మేలుగఁ జేయుమమ్మ!

మాపుడూప శ్రీశైలం

# గ్రంథస్వీకారము.

శ్రీయుత శనగల హనుమయ్య గారి పాటలు, మొదటి భాగము, మాకార్యస్థాన మలంకరించినది. ఇది క్రవున్ సైజు 44 పుటలును 100 పాటలును గోటు ప్రైమరున ముద్రింప బడి ముద్దులమూటగట్టుచున్నది. ఇందలి పాటలన్నియు స్త్రీలకుపయోగకర ములైనవే. వరలక్ష్మి తులశమ్మ పార్వతీ దేవుల మీది పాటలు. పెండ్లి కుమార్తె పెండ్లి కుమారుడు వదినె మరదలు బావ మరది గార్లమీది పాటలు నలుగు గంధము పూల చెండ్లు, ఒప్పగింత, బువ్వము బంతి, పలుదోముట, అలుక, తలుపులవద్ద పాటలు. అన్నియు సలక్షణముగను ప్రస్తుత కాలమునకుఁ దగినటులను రచియింపబడినది.

ఈ పాటల రెండవ భాగమును ప్రచురింప బడినది. ఆరెంటను మాయొద్దకు పంపుటలో పొరపాటున రెంటను మొదటి భాగపుసంపుటములే అగుటచే నద్దానింగూర్చిన వివరములు తెలియక వివరింప లేదు. దీనివెలరూ 0 6 0. గుంటూరుజిల్లా బాపట్లతా॥ పాలపర్తి శాస్త్ర్యులగు గ్రంథకర్తగారికి గాని బుగ్గ[illegible] ల్లక్ష్ము బ్రహ్మశ్రీ బిదురు నాగయ్య గారికి గాని చేబోలు పోష్టు గుంటూరు జిల్లాకు వ్రాసిన బడయుగలరు. ఇయ్యది స్త్రీలకత్యంతోపయుక్తమైన గ్రంథము గాన విద్యావతులగు స్త్రీలందరును తెప్పించుకొని గ్రంథకర్తగారికి ప్రోత్సాహ మొసంగగోరుచున్నారము.

# కమల

ఇది 'గోల్డుస్మిత్' అను ఆంగ్లేయకవివర్యునిచే వ్రాయబడిన 'హెర్మిట్', అను కావ్యము ననుసరించి ముద్దులుమూటగట్టుచుండు శైలిలో రచియింపబడిన గీతపద్యములలో వ్రాయబడినది. ఇందొక రాజపుత్రిక తాను మనసార ప్రేమించుకొనిన సాధుని ధనమదాంధతచే మొదట గణనమునన్నను చేయకొని పరిణయమాడకుండుటయు, పిదప గొంతవడికి పశ్చాత్తాపమునొంది వానికై అన్వేషించుచు అడవిలో నష్టకష్టములంబడి తుదకు ప్రేమించినవానిం బొందు, ఇదియే కథయైన. వెల రు 0-2-0

# శ్రీ వరలక్ష్మీ శతకము.

ఇది లక్ష్మీభక్తుల కత్యంతోపయుక్తముగు భక్తిరస ప్రధానములగు పద్యములచే నొప్పు మాతృశతకము. ఇంతియకాక నిందు నీతి మత సంబంధ విషయములకు తగు పద్యములుండగలవు. శైలి మృదుమధురము. వెల రు 0-2-0

# శ్రీ మహాలక్ష్మీ పూజపాటలు.

ఇందు శ్రీమతి కోట్లపల్లె వెంకటరమణమ్మగారిచే నప్పుడప్పుడు రచియింపబడి ప్రచురింపబడిన పూజపాటలు మంగళహారతులు, క్రోడీకరించి ప్రకటింప బడినవి. వెల రు 0-2-0

# ఏకాంతసేవకీర్తనలు.

ఇందు గౌరీశంకరుల యొక్కయు లక్ష్మీనారాయణుల యొక్కయు ప్రణయకలహములు, తిరువీధి మొదలగు నుత్సవాదులయందు జరుపబడు సేవావిశేషములు సంవాదరూపముగా రచియింపబడిన కీర్తనలును చరిత్ర సంకీర్తనలును గలవు. వెల రు 0-2-0

ఓం

# దివ్యౌషధము

వేలకొలది యోగ్యతా పత్రములు పొందిన

## శిలాజతురసాయనము

వృద్ధవారికిని ప్రాణసమాన మైనది

అతి శ్రేష్ఠమైన గోమూత్ర శిలాజతు (మోమియాయి)తో తయారుచేయబడును. దీనిని శిలాజతు లేహ్యమనికూడ చెప్పుదురు. సేవించి యున్నందువలన ఈరోగి ఆరోగి యనక ఏరోగియైనను, ఎట్టి నిరోగియైనను దీని సుఖశాంతి తప్పక పుష్టిగాని తీరవలయును. పాతరోగముల బారనొంటటనే నూతనజాడ్యముల రానియ్యక కాపాడును. శరీరపుష్టి, శుక్రవృద్ధి, ఇంద్రియ పటుత్వము, అధిక బలము, మంచిఆరోగ్యము అత్యద్భుతముగ కలుగజేయును. ఇంతయేల ? క్షీణతో గర్భిణీ స్త్రీ బాల, వయోవృద్ధులకు సహితము గన్ని వ్యాధుల ఆరోగ్యమునకు అమృతతుల్యమై యుండును. ఇంతేకాక యింతటను వేలకొలది డబ్బాలు ఖర్చయి ప్రఖ్యాతిగాంచినది. ప్రతిదినమును యోగ్యతా పత్రికలను విశేషముగ ఆర్డరును వచ్చి చేరుచున్నవి. పట్టణములు, పల్లెలోనను కూడ మాకు ఏజంట్లు కావలెను. ఇంగ్లీషు కేటలాగులు కోరినవారికి నుచితముగా పంపబడును.

శిలాజతు రసాయనము 20 రు॥ డబ్బా 1కి రు 6.0.0

శ్రేష్ఠమైన శిలాజతు బజారు హెచ్చుతగ్గు ధరలను బట్టి శిలారసాయనము డబ్బా ఖరీదుకూడను మారుచుండును.

చిరునామా

ఆయుర్వేద రత్న పండిత,

బి. శ్యామసుందరరావు బ్రదర్సు

ఆయుర్వేదౌషధాలయము, బరంపురం, (గంజాం)

# కాంచనమాల.

ఇది యొక చక్కని నాటకము. ఇందు ఔరంగజేబు పుత్రికయగు కాంచనమాలను, మహారాష్ట్రవీరుడగు శివాజీకిని జరిగిన విచిత్రవివాహము. ఔరంగజేబు శివాజీలకు జరిగిన సంభాషణము, మహారాష్ట్ర మహమ్మదీయుల యుద్ధము శివాజీ చెరనుండి తప్పించుకొనుట, మొదలగు నంశములు. పాత్రమును నొకసారి చదివిన గాని విశుద్ధబుద్ధి పుట్టదు. వెల రు 0—8—0

మా ఆంధ్రలక్ష్మి చందాదారులకు, పుస్తక భాండాగారములకును సగము వెలకు పైగ్రంథము లీయబడును.

ఆంధ్రలక్ష్మి కార్యాలయము, బరంపురము, గంజాంజిల్లా

## ప్రకటన.

జీతముపైనగాని కమిషనుమీదగాని ప్రతి జిల్లాకును, చందాదారులను చేర్చి ఆంధ్రలక్ష్మి మాసపత్రికకు విశేష వ్యాప్తి నొనర్చుటకు నమ్మకమైన యేజెంట్లు కావలెను వివరములు వలయువారు వ్రాసికొనగోరవలెను

మేనేజరు,

ఆంధ్రలక్ష్మి కార్యస్థానము,

కురివివారివీధి బరంపురం, (గంజాంజిల్లా)

# ఆంధ్రలక్ష్మి

ఇది స్త్రీల యుపయోగార్థమై ప్రచురింపఁబడు మాసపత్రిక ఇందు పూర్వనారీమణుల చరిత్రములు, విద్యావతులై పేరుఁగాంచిన నవీననారీమణుల చరిత్రములు, సుబోధకములగు చిన్నకథలు, కథలు, నాటకములు, పాటలు మొదలగు స్త్రీలకుపయుక్తములగు పెక్కువిషయములు ప్రకటింపబడును అన్నియు స్త్రీవిద్యాభిమానులగు పండితులచేతను, విదుషీమణులచేతను వ్రాయఁబడుచుండును

## చందా వివరములు

| | |
|---|---|
| పోషకులకు సం॥రం॥ | రు 10—0—0లు |
| సహాయులకు | 5—0—0 |
| చందాదారులకు | 2—0—0 |
| విడిపత్రిక | 0—4—0 |

## ప్రకటన రేట్లు

| | | | |
|---|---|---|---|
| నెలకు నిండుపుటకు | రు2-0-0 | సంవత్సరమునకు | 20-0-0 |
| పం 1కి | 0-2-0 | ఆరుమాసములకు | 11-0-0 |

శ్రీమతి కళ్ళేపల్లి వెంకటరమణమ్మ
పత్రికాధిపురాలు. కరవీరాలవీధి, బరంపురం (గంజాంజిల్లా)

Printed and Published By K. Sivaramiah
At the Andhra Lakshmi Press, Berhampore *Ganjam (Dt)*

## 1923 ఆగస్టు 1923

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆది | | 5 | 12 | 19 | 26 |
| సోమ | | 6 | 13 | 20 | 27 |
| మంగళ | | 7 | 14 | 21 | 28 |
| బుధ | 1 | 8 | 15 | 22 | 29 |
| గురు | 2 | 9 | 16 | 23 | 30 |
| శుక్ర | 3 | 10 | 17 | 24 | 31 |
| శని | 4 | 11 | 18 | 25 | |